

నేటి దినపత్రిక

# సూర్య

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

www.suryaa.com

30 ఆగస్టు 2025 పేజీలు : 08

శనివారం


## కాకాణి హౌస్ అరెస్ట్

- అధికార పార్టీ ఎమ్మెల్యే విచ్చలవిడిగా సహజ వనరులు కొల్లగొడుతున్నారు
- అవినీతిని బయట పెడితే అరెస్టులు చేస్తారా..
- కాకాణి స్పష్టం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నెల్లూరు నగరంలోని కాకాణి నివాసంలో శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భం గా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతూ, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిపై అక్రమ కేసు పెట్టడం జరిగిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అన్నవరంలో విచ్చలవిడిగా సహజ -మిగతా 2లో

### రైతుల పక్షపాతి..


## కూటమి ప్రభుత్వం


- నెల్లూరులో అట్టహాసంగా ఏఎంసీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం
- కమిటీ చైర్మన్‌గా మనుబోలు శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్ర శేఖర్ తో పాటు 13 మంది డైరెక్టర్‌లు మంత్రి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం
- నూతన కమిటీ చైర్మన్, సభ్యులను అభినందించిన మంత్రి నారాయణ
- రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు
- ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్న మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నెల్లూరు మాగుంట లేఔట్‌లోని పిచ్చిరెడ్డి కళ్యాణమండపంలో అట్టహాసంగా జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. మంత్రితోపాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్‌గా -మిగతా 2లో




### ఆనందోత్సాహాలతో

## గణేష్ నిమజ్జనం



లోపల పేజీలో



## వైసీపీ నేతల తీరుపై మంత్రికి ఫిర్యాదు

- నుడాను నిర్వీర్యం చేసిన గత వైసీపీ ప్రభుత్వం
- పనులేమీ జరగకుండానే డబ్బులు డ్రా చేసిందంటూ మంత్రి నారాయణ మండిపాటు
- ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కొత్త లేఔట్‌లో 10 శాతం స్థలం పార్కు, దేవాలయాలకు వదలాలని ఆదేశం
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణకు నివేదికలు




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం ఎమ్మెల్యేలు, నుడా, కార్పొరేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు శాఖల విభాగాధిపతులతో కీలక అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల్లో వైసీపీ చేసిన అక్రమాలను మంత్రికి ఎమ్మెల్యేలు -మిగతా 2లో

### మహిళలను నమ్మించి మోసం చేసిన

### కూటమి సర్కార్‌కు


## బుద్ధి చెబుతాం



- వైయస్ జగన్ హయాంలోనే నిజమైన మహిళా సాధికారత
- ముగ్గురు మహిళా మంత్రులు అవినీతిలో పోటీపడుతున్నారు
- మహిళల రక్షణ గురించి ఈ ప్రభుత్వానికి కనీస బాధ్యత లేదు
- సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించాలి
- డిమాండ్ చేసిన వరుదు కళ్యాణి, పూజిత

8లో

# ఓ బొజ్జ గణపయ్య.. మా అండ నీవయ్య!



- నెల్లూరు 16వ డివిజన్ ఆదిత్యనగర్‌లోని గణనాథుని దర్శించుకున్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి
- మంత్రి నారాయణకు సాదర స్వాగతం పలికిన గణేష్ కమిటీ సభ్యులు, ప్రజలు

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఓ బొజ్జ గణపయ్య.. మా అండ నీవయ్యా.. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడవయ్యా.. అంటూ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. శుక్రవారం నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధి 16వ డివిజన్ ఆదిత్య నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని మంత్రి సందర్శించారు. వినాయకుని దర్శనానికి విచ్చేసిన మంత్రి నారాయణకు స్థానిక ప్రజలు, గణేష్ మండప నిర్వహకులు ఘనంగా సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధుని ఆశీర్వచనాలను అర్చక పండితులు మంత్రి నారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అక్కడ ఉన్న భక్తులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. మంత్రి నారాయణతో ఫోటోలు దిగేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తూ ముందుకు వచ్చారు. ఎంతో భక్తి శ్రద్ధలతో మండపాన్ని ఏర్పాటు చేసి గణనాధునికి విశేష పూజలు నిర్వహిస్తున్న గణేష్ కమిటీ నిర్వాహకులను మంత్రి నారాయణ అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు, సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, 16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ సాయి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల తీరుపై మంత్రికి ఫిర్యాదు

*(మొదటి పేజీ తరువాయి)*




వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవ కలపై విచారణ చేసి నివేదిక సిద్ధం చేయమని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొం గూరు నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీలని నిర్వీర్యం చేసిందని, ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండానే డబ్బులు డ్రా చేసేసిందని దుయ్యబట్టారు. దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యేలు కోరారగా త్వరలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎవరూ నష్టపోకూడదని ఎల్‌ఆర్‌ఎస్‌ను అందుబాటు లోకి తెచ్చామన్నారు. సెట్ బ్యాక్స్, లేఔట్లు, బిల్డింగ్స్‌కి అనేక అనుమతు లు, అవకాశాలు ఇచ్చామని తెలిపారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్‌లో వచ్చిన మొత్తాన్ని ఆ నియో జకవర్గ అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. కొత్త లేఔట్స్‌లో 10 శాతం స్థలం పార్క్, దేవాలయాలకు వదిలేయాలని స్పష్టం చేశారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వర రావు, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , ఆర్డీవో అనూష, కమీషనర్ నందన్, కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నుడా ప్లానింగ్ అధికారులు హిమబిందు, కాలేష, ఇంజనీరింగ్ అధి కారులు చంద్రయ్య, అకౌంట్స్ అధికారులు హాజరయ్యారు.

# చతుర సిద్ధి వినాయకుని దర్శించుకున నవాబుపేట సీఐ



నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, టౌన్ డిఎస్పి సింధు ప్రియా ఆదేశాల మేరకు నెల్లూరు నగర నవాబు పేట సిఐ వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం కిసాన్ నగర్, ప్రశాంతి నగర్ ప్రాంతంలోని చతుర సిద్ధి వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుని విగ్రహాల ఏర్పాట్ల వల్ల ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అదేవిధంగా వినాయకుని నిమజ్జనానికి బయలుదేరేటప్పుడు ఎంతమంది వెళ్తున్నాం.. అయ్యాక ఎంత మంది ఉన్నామన్నది చూసుకోవాలని సీఐ వేణుగోపాలరెడ్డి సూచించారు.

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం



*(మొదటి పేజీ తరువాయి)*

మనుబోలు శ్రీధర్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా రాపూరు చంద్రశేఖర్‌లతో పాటు మరో 13 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ నూతన చైర్మన్, డైరెక్టర్లను మంత్రి నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు మార్కెటింగ్ కమిటీ లాభదాయకంగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. కష్టం చేసిన ప్రతిఒక్కరికి ఎప్పటికైనా మంచి రోజులు ఉంటాయని మంత్రి భరోసా ఇచ్చారు. 1971 లో మార్కెటింగ్ కమిటీ తొలిసారి ఏర్పడిందని గుర్తు చేశారు. నూతన కమిటీ రైతులు, వ్యాపారులకు అనుసంధానంగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలను ఛేదించాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని స్పష్టం చేశారు. మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నట్టు తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అమలు చేసామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పు తీరుస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వ నిర్వాకం వల్ల పారిశ్రామిక వేత్తలు వెళ్లిపోయారని, అయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ కృషిచేస్తున్నారని భరోసా ఇచ్చారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవంతో ఆర్థిక పరిస్థితులు గాడిలో పడుతున్నాయని భరోసా ఇచ్చారు. వైఎస్సార్సీపీ ఆపేసిన అమృత్ స్కీమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసి అందరి మన్నన లు పొందుతున్నారని కొనియాడారు. జిల్లా అగ్రికల్చ ర్ మార్కెటింగ్ కమిటీ సభ్యులు రైతుల అభిమానాన్ని పొందాలని సూచించారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు రాష్ట్ర వక్ఫ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ లు మాట్లాడుతూ నెల్లూరు మార్కెటింగ్ కమిటీ గౌరవం పెంచే విధంగా కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులకు వారు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత విజయ భాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి హౌస్ అరెస్ట్

*(మొదటి పేజీ తరువాయి)*



వనరులను కొల్లగొడుతున్నాడని ఆరోపించారు. వాటికి సంబంధించి ఫోటోలు తీసేందుకు వెళ్లిన అమాయకులను నిర్బంధించి, హత్యాయత్నం కేసు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. నిర్బంధించిన వారిని భయపెట్టి, బెదిరించి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ఈ కేసులో జోడించడం జరిగిందని చెప్పారు. హైకోర్టును ఆశ్రయించిన రామిరెడ్డికి బెయిల్ రాకూడదనే ఉద్దేశ్యంతో తనపై ఏవిధంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారో, అదే విధానాన్ని రామిరెడ్డిపై అవలంభిస్తున్నారు. రామిరెడ్డిపై తప్పుడు కేసులు, తప్పుడు సెక్షన్లు పెట్టారని తెలిపారు. కావలిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మాట్లాడి ధైర్యం ఇవ్వడం జరిగిందని వివరించారు. కావలి ఎమ్మెల్యే.. తన సోదరుడు శాసనమండలి సభ్యుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై అనరాని మాటలు మాట్లాడారని పేర్కొన్నారు. తాము నాయకులుగా ప్రతి కార్యకర్తకు ధైర్యం ఇవ్వడం మా బాధ్యత అన్నారు. ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబానికి పరామర్శించడానికి వెళ్తుంటే, పోలీసులను అడ్డుపెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను నిర్బంధించడం అన్యాయమన్నారు. కూటమి ప్రభుత్వపు అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే, అక్రమ కేసులు పెట్టడం, నిర్బంధించడం గతంలో ఎన్నడూ చూడని పరిస్థితులు నేడు చూస్తున్నామని వివరించారు. పోలీసులు అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారు. శాంతియుతంగా రామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. చంద్రబాబు పాలనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టడం పరిపాటిగా తయారైందని చెప్పారు. ప్రజాస్వామ్యం అపహాస్య పాలవుతుంది, రాజ్యాంగ విలువలు దిగజారిపోతున్నాయని అన్నారు. ప్రతాప్‌కుమార్ రెడ్డి లాంటి సౌమ్యుడిపై హత్యాయత్నం కేసు పెట్టడం వలన ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ప్రజలు ఏ రోజు ఎన్నికలు జరిగినా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం భయంతో పోలీసులను ప్రయోగించి, వైసీపీని భయపెట్టడానికి ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు జైళ్లకు, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఎంతమంది పోలీసులు వచ్చినా, మిలిటరీని దింపినా కూటమి ప్రభుత్వపు ప్రజావ్యతిరేక విధానాలపై మా పోరాటం ఆగదని హెచ్చరించారు.

# మహిళలను నమ్మించి మోసం చేసిన కూటమి సర్కార్‌కు బుద్ధి చెబుతాం

- వైయస్ జగన్ హయాంలోనే నిజమైన మహిళా సాధికారత
- ముగ్గురు మహిళా మంత్రులు అవినీతిలో పోటీపడుతున్నారు
- మహిళల రక్షణ గురించి ఈ ప్రభుత్వానికి కనీస బాధ్యత లేదు
- సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించాలి
- డిమాండ్ చేసిన వరుదు కళ్యాణి, కాకాణి పూజిత




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మహిళలను నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్రంలోని మహిళలు సిద్దంగా ఉన్నారని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితలు స్పష్టం చేశారు. నెల్లూరులో కాకాణి పూజిత ఆధ్వర్యంలో వైయస్ ఆర్‌సీపీ మహిళా విభాగం జోనల్ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం వరుదు కళ్యాణి, కాకాణి పూజితలు మీడియాతో మాట్లాడారు. కూటమి సర్కార్ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో మహిళలకు కనీస రక్షణ లేకుండా పోయిందని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. నిజమైన మహిళా సాధికారతను వైయస్ జగన్ ప్రభుత్వంలోనే మహిళలు చూశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, 16 నెలలుగా మద్యాన్ని ఏరులై పారిస్తూ కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. మద్యానికి బానిసలుగా మారి, మహిళల మీద అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఘటనలు నిత్యం జరుగుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా అనిపించడం లేదన్నారు. మహిళలకు రక్షణగా నిలబడిన దిశ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఇలాంటి ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అని ప్రతి మహిళలోనూ పశ్చాత్తాపం కనిపిస్తోంది. ప్రతి మంగళవారం అప్పులు చేస్తూ కూడా ఒక్క పథకాన్ని అమలు చేసిన పాపానపోవడం లేదు. ఫ్రీ బస్, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీలన్నీ బోగస్. తూతూమంత్రంగా అమలు చేసేసి అన్నీ ఇచ్చేశామని ప్రచారం చేసుకుంటున్నారు. లిక్కర్ ఆదాయం ఎలా పెంచుకోవాలన్న ఆలోచన తప్ప మహిళల భద్రత గురించి ఈ ప్రభుత్వానికి పట్టింపే లేదని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి వాడకం పెరిగిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలకు అండగా నిలబడాలని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం నిర్ణయించింది. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, మహిళలకు జరుగుతున్న మోసాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతోపాటు గడిచిన ఐదేళ్ల వైయస్సార్‌సీపీ పాలనలో వైయస్ జగన్ మహిళలకు ఏవిధంగా అండగా నిలబడ్డారో ఇంటింటికీ వివరిస్తామన్నారు. రాష్ట్రంలో ఒక్క మహిళకైనా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. కేవలం ఐదు రకాల బస్సుల్లోనే ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నారు. 11 రకాల బస్సుల్లో మహిళలు టికెట్ చెల్లించాల్సిందే. ఆడ బిడ్డ నిధి పథకం ఊసే ఎత్తడం లేదు. ఏ ఒక్క యువతికి ఉద్యోగం ఇచ్చింది లేదని నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదని చెప్పుకుంటూనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్, మంత్రి నారా లోకేష్‌లు మాత్రం స్పెషల్ ఫ్లైట్‌లు, హెలి క్యాప్టర్‌లలో విహరిస్తున్నారు. ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు. నీటి అలల్లో తేలే రాజధానిని నిర్మిస్తూ కలల రాజధాని అని చెప్పుకు తిరుగుతున్నారు. వారానికి వారం అప్పులు తెస్తూ సంపద సృష్టిస్తున్నామని ఘోరంగా అబద్ధాలు చెబుతున్నారు. ఇది ఆడబిడ్డలను వేధిస్తున్న టీడీపీ కాలకేయుల ప్రభుత్వం అని ఏ మహిళని అడిగినా చెబుతుందని సాక్షాత్తు జూనియర్ ఎన్టీఆర్ తల్లిని టీడీపీ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే చెప్పలేని భాషలో తిడితేనే అతడి మీద చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని వైయస్సార్‌సీపీ మహిళా నాయకుల మీద రాయలేని భాషలో, మార్ఫింగ్ ఫొటోలతో ట్రోలింగ్ చేస్తున్నారు. ఐటీడీపీ సైకోల కారణంగా గతంలో గీతాంజలి అనే మహిళ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. రూ. 5 కోట్లు ఖర్చు చేసి తన తల్లిని టీడీపీ వారితో తిట్టించారని గతంలో పవన్ కళ్యాణ్ కూడా స్వయంగా చెప్పాడు. మహిళలకు రక్షణ కల్పించాల్సింది పోయి నాయకులు దాడులు, అఘాయిత్యాలు చేస్తున్నారు. ముగ్గురు మహిళా మంత్రులుండి కూడా మహిళలకు మేలు జరగడం లేదని రౌడీలకు పెరోల్ ఇప్పించి సొమ్ము చేసుకోవడంలో ఒక మంత్రి, కుట్టు మిషన్ పేరుతో దోచుకోవడంలో మరో మహిళా మంత్రి, వరలక్ష్మీ వ్రతం పేరుతో కానుకలు కొల్లగొట్టేయడంలో ఇంకో మహిళా మంత్రి బిజీగా ఉన్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలంతా కూటమి (కే ట్యాక్స్) ట్యాక్స్ వసూలు చేయడంలో బిజీగా ఉన్నారు. ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా తన వారికి కట్టబెట్టేస్తున్నారు. మహిళల మీద చెయ్యేస్తే తాట తీస్తామని హెచ్చరించే పవన్ కళ్యాణ్ సుగాలి ప్రీతి కేసును రాజకీయాలకు వాడుకున్నాడు. ఆ కుటుంబానికి ఏదైనా న్యాయం జరిగింది అంటే నాటి సీఎం వైయస్ జగన్ వల్లనే. ఆ కుటుంబానికి రూ. 8.25 లక్షల పరిహారం, ఇంటి స్థలం, బాధితురాలి తండ్రికి ఉద్యోగం ఇచ్చి వారిని ఆదుకున్న ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది. అధికారంలోకి వచ్చాక సుగాలి ప్రీతి కేసును ప్రథమ ప్రాధాన్యంగా స్వీకరించి న్యాయం చేస్తానని అధికారం లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ 16 నెలలుగా సుగాలి ప్రీతి కేసు గురించి ప్రస్తావించలేదు. కనీసం సుగాలి ప్రీతి తల్లి పార్వతికి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సుగాలి ప్రీతి కేసును రాజకీయ లబ్ధి కోసమే పవన్ కళ్యాణ్ వాడుకున్నాడు. పవన్‌కి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సుగాలి ప్రీతి కేసులో సీబీఐ విచారణకు కేంద్రాన్ని కోరాలి. ఆగస్టు 2017లో చంద్ర బాబు సీఎంగా ఉండగా ఈ ఘటన జరిగితే సాక్ష్యాలను తారుమారు చేశారని వైయస్సార్‌సీపీ మీదకి నెపాన్ని నెట్టేలా పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నాడు. ఘటన జరిగిన తర్వాత దాదాపు రెండేళ్లు చంద్రబాబు సీఎంగా ఉంటే ఆయన్ని నిందించకుండా అండగా నిలవడం దేనికి సంకేతమని వరుదు కళ్యాణి ప్రశ్నించారు.

వైయస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత మాట్లాడుతూ.. మహిళల ఓట్లు కొల్లగొట్టడమే లక్ష్యంగా ఎన్నికల్లో కూటమి నాయకులు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని అమలు చేసిన పాపాన పోవడం లేదు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ కరువైంది. శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. మహిళల మీద అఘాయిత్యాలకు పాల్పడినా తమకు ఏమీ కాదనే భరోసా నేరస్తులకు ఉంటోంది. పేరుకి మాత్రం ఆడవారి మీద చెయ్యేస్తే అదే ఆఖరి రోజు అవుతుందని మైకుల ముందు గొప్పగా ఊదరగొడుతున్నారు. మహిళలకు అన్యాయం జరిగితే అండగా ఉండి ప్రశ్నిస్తానని చెప్పిన పవన్‌కళ్యాన్ పత్తా లేకుండా పోయాడు. ప్రశ్నించిన వారి మీద కక్షకట్టి అక్రమ కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది. చంద్రబాబు ఈ ఏడాది పాలనలో వేధింపులకు ఏ కుటుంబం కూడా మినహాయింపు కాదని వైయస్ జగన్‌ని సీఎం చేసేదాకా మహిళలమంతా ఈ ప్రభుత్వంపై పోరాడతామని కాకాణి పూజిత స్పష్టం చేశారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అమరావతి పాఠశాలలో జాతీయ తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడల దినోత్సవంను కూడా నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ ప్రసంగాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పాటలు, నృత్యాలు, పద్యపఠనాలు నిర్వహించి తెలుగు తల్లి మహిమను కొనియాడారు. తెలుగు భాష గొప్పతనం గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కరియావుల సురేష్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపడం తోపాటు తెలుగు తెలుగు భాషపై పట్టును సాధించవచ్చున్నారు. తెలుగు భాష అమ్మలాంటిదని ఏ దేశమేగినా తెలుగు భాషను మాతృభూమిని మరవకూడదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ షాపుల అద్దె మొండి బకాయిదారులకు హెచ్చరిక



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థకు చెందిన స్థానిక సుబేదార్ పేట ప్రాంతంలోని మున్సిపల్ ఎన్.సి బిల్డింగ్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాప్ నెంబర్ 10 నిర్వాహకులు 2017వ సంవత్సరం నుంచిరూ. 17,84,754/- అద్దె బకాయిలు ఉన్నారు. నిర్వాహకులుగా ఉన్న వారు నెల్లూరు నగరపాలక సంస్థకు బాడుగ చెల్లించకుండా ఉన్నందున, వారికి ఇదివరకే చాలాసార్లు నోటీసులు జారీచేసినా, ఎంతకీ సంబంధిత షాపు నిర్వాహకులు స్పందించకపోవడంతో, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు, నిర్వాహకులను మొండి బకాయిలుగా పరిగణించి అధికారులు శుక్రవారం చర్యలకు ఉపక్రమించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సివిఎస్ కిరణ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి 10వ నెంబర్ గల షాపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ.. భవన యజమానులు, అద్దెదారులు సకాలంలో నగరపాలక సంస్థకు చెందిన అన్ని రకాల పన్నులను వెంటనే చెల్లించి నెల్లూరు నగరపాలక సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి దొరబాబు, అడ్మిన్ అసిస్టెంట్లు జాకీర్, నవీన్ పాల్గొన్నారు.



## పోలీసుల దిగ్బంధంలో కావలి బృందావనం కాలనీ నుంచి బైపాస్ వరకు. అణువు అణువున తనిఖీలు.

### అర్థం కాని ప్రజానీకం.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణము నియోజకవర్గంలో ఈరోజు ఏం జరుగుతుందో అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారు ఎందుకంటే ఇటీవల ప్రస్తుత కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పై డ్రోన్ రెక్కి నిర్వహించిన విషయంపై హత్యాయత్నం కేసును నమోదు చేయడం జరిగింది. అనంతరం వైసిపి, టిడిపి పార్టీల మధ్య ఆధిపత్యం పోరుతో ఒకరిపై ఒకరు విమర్శ, ప్రతి విమర్శ చేసుకోవడం ,ఆ విమర్శల్లో వారు మాట్లాడే భాషను ప్రజల్లోకి వెళితే ఏమి జరుగుతుందో అన్న ఆందోళన వ్యక్తం అవుతుంది. అయితే శుక్రవారం నెల్లూరు జిల్లా వైసీపీ నాయకులు కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి పరామర్శించేందుకు జిల్లా వైసీపీ యంత్రాంగం బయలుదేరి వచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే శాంతి భద్రతల ను పసిగట్టిన పోలీస్ యంత్రాంగం అక్కడ ఏమి జరుగుతుందో ఆందోళనలో ముందుగానే శుక్రవారం ఉదయం 8 గంటల నుండి పోలీస్ పహారా లో కావలి బృందావనం కాలనీ నుండి బైపాస్ వరకు ఉమ్మరంగా తనిఖీలు నిర్వహించి, ఆ ప్రాంతాన్ని పోలీసులు స్వాధీనంలో ఉంచుకున్నారు. ఎక్కడ కూడా వైసిపి నాయకులను మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ఇంట్లోకి వెళ్లకుండా ఉండేందుకు ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం సఫలం అయింది. అయితే కొంత సమయంలో వైసీపీ నాయకులు కొంతమంది ఎస్సై సుమన్ తో వాగి ద్యానికి దిగినప్పటికీ, పరిస్థితులు చేయి దాటిపోతుంది అని తెలుసుకున్న ఎస్సై సుమన్, రూరల్ సిఐ పాపారావు మరియు టూ టౌన్ సి గిరిబాబును అక్కడికి చరవాణి ద్వారా రప్పించడం వారు వైసీపీ నాయకులు కార్యకర్తలతో సర్ది చెప్పడంతో అక్కడ పరిస్థితి సామరస్యంగా జరిగినది. అనంతరం వైసిపి నాయకులు కార్యకర్తలు మాట్లాడడం, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## కారుణ్య నియామకంలో అటెండర్ గా విధుల కేటాయింపు



**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ విభాగం మేస్త్రీగా విధులు నిర్వహిస్తూ మరణించిన కె. సుబ్రమణ్యం కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా అతని కుమారుడు కె. భానుదర్ కు అటెండర్ గా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో శుక్రవారం కారుణ్య నియామకం పత్రాలను భానుదర్ కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నందన్ మాట్లాడుతూ వివిధ కారణాల రీత్యా కోర్టు కేసులతో పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను తాను కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేయించి కార్పొరేషన్ ఎస్టాబ్లిష్మెంట్ విభాగంలో నాలుగు, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ విభాగాలలో రెండు, మొత్తం ఆరు మంది సిబ్బందిని కారుణ్య నియామకాల ద్వారా విధులలో చేర్చుకున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నరేంద్ర, మేనేజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

---

### భారతదేశం పట్ల అసూయ అనే విఘ్నాన్ని తొలగించాలని

# గణనాథుని ప్రార్థించాను

ముప్పవరపు వెంకయ్య నాయుడు 13వ ఉపరాష్ట్రపతి



**నెల్లూరు సిటి మేజర్ న్యూస్:** నెల్లూరు నగరం స్థానిక గాంధీ బొమ్మ శివాజీ సెంటర్ నందు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు శివాజీ సెంటర్ మిత్రమండలి విక్రమ సింహపురి గణేష ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి వేడుకలలో శుక్రవారం భారత 13వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు పాల్గొని గణేశుని కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని అయితే కొంతమంది అసూయ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, గణనాధుడిని భారతదేశం పట్ల అసూయ అనే విఘ్నాన్ని తొలగించాలని ప్రార్థించానుఅని అన్నారు. భారతీయుల ఐక్యతకు బాలగంగాధర్ తిలక్ సామూహిక గణపతి ఉత్సవాలను ప్రారంభించారో ఆయన ఆశయాన్ని పూర్తిస్థాయిలో అవలంబించాలన్నారు . గత 40 సంవత్సరాలుగా విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి శివాజీ సెంటర్ మిత్రమండలి వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కె వి సుబ్రహ్మణ్యం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కె వి సుబ్రహ్మణ్యం, పి సత్య నాగేశ్వరరావు, శ్రీ కంతం రమణయ్య, పేటెటిభాస్కరరావు, బిఎస్ రంగరాజన్ ,వి హర్షవర్ధన్, మధుసూదన్, బాలసుబ్రమణ్యం, పలువురు కార్యకర్తలు, వెంకయ్య నాయుడుగారి అభిమానులు పాల్గొన్నారు.

---

### ఆలయాన్ని పర్యాటక క్షేత్రంగా

# అభివృద్ధి పరచాలన్నదే లక్ష్యం : పాలకమండలి చైర్మన్





### అభివృద్ధికి తన వంతు సహకారానందిస్తా ఎమ్మెల్యే

### సుప్రసిద్ధ ఆలయాలలో ఒకటిగా ఉండాలి

### ప్రముఖ సినీ హీరో కార్తికేయ

**వింజమూరు మేజర్ న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలోని నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి పరచాలని లక్ష్యంగా కృషి చేస్తామని ఆలయ పాలకమండలి చైర్మన్ లెక్కల కాంతరెడ్డి తెలియజేశారు అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ భరోసానిచ్చారు నల్లగొండ్ల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సుప్రసిద్ధమైన తిరుపతి అహోబిలం శ్రీశైలం తదితర పుణ్యక్షేత్రాలకు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని ప్రముఖ సినీ హీరో గుమ్మకొండ కార్తికేయ తెలిపారు శుక్రవారం స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో జరిగిన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ముందుగా స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి సన్నిధిలో ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి బండి శాంతయ్య ప్రమాణ స్వీకారం చేయించారు ధర్మకర్త లెక్కల కాంతారెడ్డి మరియు కమిటీ సభ్యులు ఆకలి రవి ప్రసాద్ గొల్ల వెంకట గోపికృష్ణ భోగి రెడ్డి శర్వాణి చంచల సుభాషిని మీసాల నరసమ్మ అంకెనపల్లి నరసింహులు పొన్నూరు అంకమ్మ సిరివెళ్ల మహేష్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ కాంత రెడ్డి మాట్లాడుతూ కమిటీ సభ్యుల సహకారం గ్రామ పెద్దల సహకారంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహాయ సహకారాలతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు శాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు గతంలో విధులు నిర్వహించిన ధర్మకర్తలు వారు అనుసరించిన విధానాల్ని అనుసరిస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఎంతో ప్రాచీనమైనదని ఈ ఆలయానికి ఎంతో మంది ధర్మకర్తలు అభివృద్ధికి కృషి చేశారని ఆయన అన్నారు కానీ ప్రస్తుతం నూతన వరవడికి శ్రీకారం చుడుతూ మొట్టమొదటిగా మహిళా పాలకమండలి చైర్మన్గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఆమె సారధ్యంలో కమిటీ సభ్యులుగా అధిక శాతం మహిళలని ఎంపిక చేసామని తెలిపారు నూతన పాలకమండలి ఆలయ ఆదాయ మార్గాలను ఆలోచించి పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు అదేవిధంగా ఆలయఅభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు ఈ ఆలయం ప్రసిద్ధమైన చారిత్రక పర్యాటక కేంద్రంగా వెలసిల్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ స్వామివారి సేవలను భక్తులకు తెలిసే విధం గా ఓ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంకెనపల్లి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల క్రిందట లెక్కల పెదమాలకొండ రెడ్డిని చైర్మన్గా ఎంపిక చేసుకుని ఆయన హయాంలో ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు అప్పటినుండి అంచలం చెలుగా ఒక్కొక్క చైర్మన్ ఒక్కో విధంగా అభివృద్ధి పరుస్తూ ప్రస్తుత స్థితికి తీసుకొచ్చారన్నారు తిరిగి లెక్కల కాంత రెడ్డి చైర్మన్గా నూతన మార్గాలను ఆలో చించి ఆలయ ఆదాయ మార్గాలను పెంపొందించేందుకు కృషి చేయాలని అందుకు అందరి సహకారం అవసరమవుతుందని తెలిపారు ఈయన కృషి వల్లే ప్రస్తుత ఆలయం అనేకనిర్మాణాలకు నోచుకుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు శాంతి భద్రతలను సక్రమంగా నిర్వహించేందుకు స్థానిక ఎస్సై వీర ప్రతాప్ కలిగిరి ఎస్సై ఉమా శంకర్ పోలీస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు ఎం చిరంజీవి రెడ్డి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి శ్రీ కుర్తి రవీంద్ర బాబు జడ్పిటిసి సభ్యురాలు లెక్కల లక్ష్మీకాంతమ్మ వింజమూరు జడ్పిటిసి సభ్యు లు గణపం బాలకృష్ణారెడ్డి ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కలిగిరి సొసైటీ చైర్మన్ కదిరి వెంకట రంగారావు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య వింజమూరు సర్పంచ్ నల్లగొండలో సృజన మండల దేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాజీ ధర్మకర్తలు లెక్కల పెద మాల కొండారెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి రూపినేని వెంకటేశ్వర నాయుడు అన్నపురెడ్డి మోహన్ రెడ్డి అన్నపురెడ్డి మురళీధర్ రెడ్డి గాలి నరసప్ప నాయుడు గాలి రామ్మోహన్ నాయుడు అంకినపల్లి శివశంకర్ రెడ్డి భోగి రెడ్డి నరసింహారెడ్డి ఎన్ రాయుడు ఏ ధర్మారెడ్డి ఏ వెంగల్ రెడ్డి అన్నపురెడ్డి తిరుపాల్రెడ్డి ఉదయగిరి దేశం మండల కన్వీనర్ బయన్న మద్దూరు రాజగోపాల్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య గ్రామ పెద్దలు భక్తులు చైర్మన్ కుటుంబ సభ్యులు బంధువులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# హౌసింగ్ దర్యాప్తు అధికారులకు బంతి పువ్వుతో నిరసన

**నెల్లూరు సిటి మేజర్ న్యూస్:** పక్క గృహాల నిర్మాణాలలో అవినీతి పై దర్యాప్తు చేస్తున్న విజిలెన్స్ అధికారికి బంతి పువ్వు ఇచ్చి నిరసన తెలిపిన బిజెపి నేత మిడతల రమేష్.... నెల్లూరు కొండ్లపూడి హౌసింగ్ లేఔట్ లో లబ్ధిదారులకు నిర్మించిన నాసిరకం నిర్మాణాలు కేంద్ర నిధులు దుర్వినియోగం పై విజిలెన్స్ అధికారి చంద్రశేఖర రాజు లే అవుట్ ను పరిశీలించారు.అలాగే నాసిరకం నిర్మాణాలు చేయడ మేకాక అవినీతి అధికారులను కాపాడేందుకు విజిలెన్స్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. నామమాత్రపు విచారణ చేస్తున్నందున అధికారులకు బిజెపి నేత రమేష్ బంతి పువ్వు ఇచ్చి నిరసన తెలిపారు. బేస్మెంట్ స్టేజిలో ఉన్న నిర్మాణాలకు రూఫ్ లెవల్ కు.. స్లాబ్ లెవల్ కు అదనపు బిల్లులు కుంభకోణం ను దర్యాప్తు చేస్తున్నారు.... వాస్తవాలు ఏమైనా మీరు మాత్రం జియో టాగింగ్ ఫోటోలు చిత్రీకరణ లో పొరపాట్లు జరిగాయని నివేదిక తయారి కొరకు వచ్చారు.. నామమాత్రపు విజిలెన్స్ ఎంక్వయిరీలు తప్ప అవినీతిపరులపై చర్యలు తీసుకోకూడదని హౌసింగ్ కార్పొరేషన్ నిర్ణయించడం బాధాకరమైనది.ఎం ఓ యు లు ప్రకారం కూడా లబ్ధిదారులకు గృహాలు నిర్మించి ఇవ్వడం లేదు. లబ్ధిదారుల సంతకాలు బోగస్.. గోడౌన్లో సిమెంట్ స్టీల్ స్టాక్ రిజిస్టర్ లో బోగస్ సంతకాలు... తో నిధులు దుర్వినియోగం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వినియోగించాల్సిన స్టీలు ఒక గృహానికి కూడా వాడలేదు.. లేఅవుట్ మొత్తంలో ఒక్క గృహం కూడా వినియోగానికి తేలేకపోయారు..తలుపులు కిటికీలు ద్వారబంధరాలు. సానిటరీ. కరెంటు. నీరు సౌకర్యాలు ఒక్క ఇంటికి కూడా కల్పించలేదు.గత



ప్రభుత్వంలో ఇంటికి నాలుగు వైపులా పూత పని సున్నం కొట్టి బిల్లులు చేశారు.నేడు ముందు భాగంలో మాత్రమే సిమెంటు సున్నం పూసిలి గృహ నిర్మాణం పూర్తయినట్లు చూపుతున్నారు... కేంద్ర నిధులు పక్కదారి పడితే మోడీ సైనికులుగా బిజెపి కార్యకర్తలు అవినీతిపై పోరాడుతూనే ఉంటారు...

ప్రధాని మోడీ అంత్యోదయ లక్ష్యం దిశగా నాణ్యమైన గృహం నిర్మాణం కోసం సిట్ వేసి దర్యాప్తు జరపాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రఘురామయ్య నగేష్ సురేంద్ర నారాయణ్ యాదవ్ సుబ్బయ్య యాదవ్ నాగేంద్ర సింగ్ టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సైదాపురం ఎస్ఐ అంటున్న సిపిఎం నాయకులు

### దళిత రైతులపై పోలీసు కొరడా ఖండించిన సిపిఎం నాయకులు

సైదాపురం మండలం మేజర్ న్యూస్ : సైదాపురం మండలం మొలకల పుండ్ల రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 500 2బి1,2బి2,2బి3 లో సైదాపురం గ్రామం అరుంధతి వాడ గ్రామానికి చెందిన నక్కినబోయినవెంకటేశ్వర్లు, మల్లారపుచిన్న పెంచలయ్య, వరికూటి శంకరయ్య గత పదహారు సంవత్సరాల నుండి వర్ష దార పంటలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు గత వారం నుండి నిమ్మ చెట్లు సాగు చేసుకునేందుకు ముగ్గురు రైతులు ఉమ్మడిగా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకొని నిమ్మ చెట్లను సాగు చేసుకుంటుండగా కర్లంపూడి హరిప్రసాద్ సైదాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడంటూ సైదాపురం పోలీసులు రైతులు వద్దకు వచ్చి సాగు చేసుకుంటున్నా రైతులను స్టేషన్ వద్దకు రావాలని తెలిపారు. శుక్రవారం ఎస్ఐ పోలీస్ కానిస్టేబుల్ అందరూ పొలంలోకి వచ్చి కర్లంపూడి హరిప్రసాద్ అనే వ్యక్తి మీ మీద స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని పోలీసులు తెలియజేశారు రైతులకి పోలీసులు మధ్య వాగ్వాదం జరిగింది రైతుల వద్ద ఉన్న పట్టా పుస్తకాలను తీసుకుని స్టేషన్ రావాలని తెలియజేశారు రైతులు స్టేషన్ కి వెళ్లి సంబంధించిన పత్రాలను ఇవ్వడం జరిగింది సైదాపురం ఎమ్మార్వో కి పంపిస్తామని ఎస్సై



తెలియజేయడం జరిగింది మరుసటి రోజు సైదాపురం ఎమ్మార్వో పరిశీలించి రైతుల తో మాట్లాడి సదర పొలం రైతులకు చెందినదని నిర్ణయించారు కానీ శుక్రవారం సైదాపురం ఎస్సై పొలంలోకి వచ్చి సాగు చేసుకుంటున్న రైతులను మీ వద్ద ఉన్న వన్ బి, అడంగల్ పట్టా, తీసుకుని రండి అని సాగు చేయనీయకుండా పదేపదే పదేపదే అడ్డుపడుతూ వాళ్లను ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని ఇంతటితో విరమించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని సిపిఎం నాయకులు అల్లరి గోపాల్ పంచేటి శ్రీనివాసులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు, వెంకటేశ్వర్లు, పెంచలయ్య ,ఈశ్వరయ్య, అనంతయ్య గంగా, గంగాధర్, రత్నగిరి, తదితరులు పాల్గొన్నారు.




# పర్వత రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

**నెల్లూరు, మేజర్ న్యూస్ :** కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించెందుకు వెళ్తున్న వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని నెల్లూరు రాంజీ నగర్ లోని వారి నివాసంలో శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై.అక్రమ కేసులు బనాయిస్తూ.వారిని జైల్లో నిర్బంధించి రాక్షస ఆనందం పొందుతుందన్నారు. కూటమి ప్రభుత్వ దుర్మార్గ పాలనతో ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికుందా అన్న సందేహం ప్రతి ఒక్కరిలో కలుగుతుందన్నారు. కావలిలో అధికార పార్టీ చేస్తున్న అక్రమాలను బయటపెట్టేలా కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తే వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణం అన్నారు. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసా నింపేందుకు ఈరోజు కావలి వెళ్తుంటే పోలీసులు మమ్మల్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఈ విధమైన దుష్ట సంస్కృతి నెల్లూరు జిల్లాలో ఎన్నడు చూడలేదన్నారు. అధికార పార్టీ నేతల ఆదేశాలతో వైఎస్ఆర్సిపి నేతలను ఎక్కడికి అక్కడ నిర్బంధించడం చూస్తుంటే ప్రజాస్వామ్యం కనుమరుగయ్యిందేమోనన్న అనుమానం కలుగుతుందన్నారు. కావలికొస్తే మీ తలలు నరుకుతాం చంపేస్తాం అని రౌడిల్లా మాట్లాడి బెదిరించిన వారిని వదిలేసి బెదిరింపబడ్డవారిని ఈరోజు నిర్బంధించే పరిస్థితి వచ్చిందంటే కూటమి ప్రభుత్వ దుర్మార్గాలు ఏ స్థాయిలో పెచ్చు మీరిపోయాయో అందరికీ అర్థమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నాం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బెదిరెదే లేదన్నారు. కూటమి ప్రభుత్వ నేతలు చేస్తున్న ఆకృత్యాలు అరాచకాల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.

# తెలుగు భాష దినోత్సవం సందర్బంగా తోట కిషోర్ కుమార్ సందేశాత్మక చిత్రకళ ఆకట్టుకుంటుంది

**చేజర్ల,మేజర్ న్యూస్ :** తెలుగు భాష దినోత్సవం సందర్భంగా చేజర్లకు చెందిన ప్రముఖ డ్రాయింగ్ మాస్టర్ తోట కిషోర్ కుమార్ రూపొందించిన సందేశాత్మక చిత్రం అందరి దృష్టిని ఆకర్షించింది. తన ప్రత్యేక శైలి, సృజనాత్మకతతో చిత్రకళలో విభిన్నమైన స్థానం సంపాదించిన ఆయన ఇప్పటివరకు 3 సార్లు నేషనల్ లెవెల్ అవార్డులు, ఒకసారి ఇంటర్నేషనల్ అవార్డును అందుకున్నారు. కళారంగంలోనే కాకుండా విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ తోట కిషోర్ కుమార్ కృషి విశేషమని చెప్పాలి. ఈ ఏడాది స్కూల్ స్థాయిలో ఆయన శిక్షణ పొందిన విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్ సాధించడం ఆయన





ప్రతిభకు నిదర్శనం. తెలుగు భాష, సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా ఆయన రూపొందించిన ఈ చిత్రం భాషపై గౌరవాన్ని, విలువలను గుర్తుచేస్తూ అందరినీ ఆకట్టుకుంది. స్థానిక ప్రజలు, విద్యావేత్తలు ఆయన కృషిని అభినందిస్తూ, ఇలాగే విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే పనిలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# వసతి గృహ సంక్షేమ అధికారికి పదోన్నతి



వింజమూరు మేజర్ న్యూస్ : వింజమూరులోని బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి రవికుమార్ ఏబీసీడబ్ల్యుఓ గా పదోన్నతి పొంది ప్రకాశం జిల్లా కనిగిరికి వెళ్లినట్లు ఆయన తెలిపారు అయినా వింజమూరులో బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారిగా అతి తక్కువ కాలం విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై వెళ్లారు. ఈ కార్యక్రమంలో చాకలి కొండ బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి పి వెంగళరావు వసతి గృహ సిబ్బంది లక్ష్మయ్య శేఖర్ తదితరులున్నారు.

# ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన విబిఆర్



నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్): అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ,రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు.శుక్రవారం నగరంలోని స్థానిక మాగుంట లే అవుట్ నందు గల పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగిన ప్రమాణ స్వీకారం మహోత్సవంలో విబిఆర్పాల్గొని నూతనంగా ఎంపికైన చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాపూర్ చంద్రశేఖర్లతోపాటు మరో 13 మంది డైరెక్టర్లను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్న కూటమి ప్రభుత్వానికి మరింత వన్నె తెచ్చేలా ఏఎంసీ చైర్మన్, సభ్యులు వ్యవహరిస్తారని విజయ భాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు.

# పోలీసులు కేసును దారి మళ్ళించొద్దు



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** తన పై, తన తల్లి పై రేణుక అనే మహిళ, ఇనుప రాడ్డుతో దాడికి ప్రయత్నం చేసిందని, పోలీసులకు తమ ఫిర్యాదును దారి మళ్లించవద్దని, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి శ్రీనివాసులు రెడ్డి కోరారు. శుక్రవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మయన్మార్ లో భారతదేశ రాయబారి కార్యాలయంలో తాను పనిచేస్తున్నానని తెలిపారు. గతంలో తన ఇంట్లో కేర్ టేకర్ గా రేణుక పని చేసిందని తెలిపారు. ఉద్దేశ పూర్వకంగా తమ కుటుంబం పై ఆమె దాడికి యత్నించిందని ఆరోపించారు. వేదాయపాలెం పోలీసులు పై విచారణ చేస్తున్నారని తెలిపారు. తక్కువ సెక్షన్లను పెట్టి కేసును దారి మళ్లించవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అధికారి అయినప్పటికీ నన్ను పలువురు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. జరిగిన సంఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. తమకు న్యాయం చేసి, మహిళ పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి రాహుకాల ఉద్యాపన పూజ



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు శుక్రవారము నాడు విశేషముగా రాహుకాల ఉద్యాపన పూజలో 24 మంది పాల్గొని శ్రీ అమ్మవారికి చీర జాకెట్టు, 108 నిమ్మకాయల మాలలు సమర్పించినారు. రాహుకాల దీపాలు చేసి అమ్మవారిని దర్శించుకొని ఉచిత బెల్లంపొంగలి ప్రసాదం స్వీకరించుట జరిగినది. ప్రతి శుక్రవారం భక్తుల విరాళముల ద్వారా దేవస్థానము తరపున అన్నదాన కార్య క్రమము జరుగుచున్నది. ఈ శుక్రవారము రెండు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమము చేయుట జరిగినది. అన్నదాన కార్యక్రమమును భక్తులు ఇచ్చిన విరాళములు ద్వారా నిర్వ హించుట జరిగినది. ఇదేవిధముగా ప్రతిశుక్రవారము జరగు అన్నదాన కార్యక్రమమునకు భక్తులు విరాళములు ఇవ్వవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి కోరారు. సాయంత్రం 6 గంటలకు వేదపారాయణం 6.30 గంటలకు సంధ్యామేళం రాత్రి 7.30 గంటలకు కుంభ హారతులు మరియు 8.00 గంటలకు పల్లకీ సేవ కార్యక్రమములు జరిగినవి.



## పిఎఐ 2.0 పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం

వింజమూరు మేజర్ న్యూస్ : వింజమూరులోని మండల పరిషత్ కార్యాలయంలో పి ఏ ఐ 2.0 పై పై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీడీవో సీతారామాం జనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అంశంపై పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ అభివృద్ధికి ఏ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి ఏవిధంగా ఆ ప్రణాళికను అమలు పరచాలి అనే విషయాలను తెలియజే శారు అలాగే పంచాయతీకి ఏ విధంగా ఆదాయం మార్గాలను సిద్ధం చేసుకోవాలో తెలిపారు పంచాయితీకి ఆదాయం లేనట్లయితే అభివృద్ధి చేయడం కష్టంగా ఉంటుందని ఆయన తెలిపారు పంచాయతీలకు వచ్చే నిధులను ఏఏ పనులకు ఎంతెంత వాడాలో ప్రణాళిక బద్ధంగా నిర్ణయించుకోవాలన్నారు పనులను ఎంచుకొని అందుకు తగినవిచంగా నిధులను ఖర్చు చేయాలన్నారు సభ్యుల సహకారంతో పంచాయితీకి నిధులను సమకూర్చుకుంటూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు పంచాయతీ అభివృద్ధికి అందరి సహకారం తీసుకోవాలని సమిష్టి కృషితోనే ఇది సాక్ష్యం అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య సర్పంచులు ఎన్ సుజనా డి కృష్ణ రెడ్డి ఆర్ కొండయ్య కొండపల్లి రమేష్ దూసాని రమణయ్య విశ్రాంత ఎంపీడీవో నజీర్ లక్ష్మీదేవమ్మ కార్యాలయ సిబ్బంది ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బిజెపి నాయకులపై బనాయించిన అక్రమ కేసుల నుండి బిజెపి నాయకులకు విముక్తి..



నెల్లూరు సిటి మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో అప్రజా స్వామిక విధానాలపై ప్రజల తరపున ఆందోళన చేసిన సందర్భంలో బిజెపి నాయకులపై బనాయించిన అక్రమ కేసుల నుండి బిజెపి నాయకులకు విముక్తి లభించడం జరిగింది. ఈ కేసులను సమగ్రంగా విచారించి సెకండ్ ఏడి ఎం. జడ్జి ఎల్ శారదా రెడ్డి ఆ కేసులను కొట్టి వేయడం జరిగింది. బిజెపి తరఫున న్యాయవాది బిఎస్ రంగరాజన్.. దాసరి రాజేంద్రప్రసాద్ పార్టీ కేసులను వాదించారు. చిన్న బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులు నుండి బిజెపి నాయకులు విముక్తి పొందారు.

## పది రోజుల పాటు ఉచిత ధ్యాన, యోగ శిక్షణ కార్యక్రమం



నెల్లూరు, మేజర్ న్యూస్ : శ్రీ రుషి శక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఉచిత ధ్యాన, యోగా శిక్షణ కార్యక్రమం చేస్తున్నట్లు నిర్వాహకులు సిహెచ్. రఘురాం తెలిపారు. శుక్రవారం నగరంలోని జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామ్మూర్తి నగర్ పద్మావతి కళ్యాణమండపంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పది రోజులపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణలో సూర్య నమస్కారాలు, ఆసనములు, ప్రాణామాయం, క్రియలు, ధ్యానము, ఆక్యుప్రెజర్, మ్యాగ్నెటిక్ తెరపి, బ్రీతింగ్ టెక్నిక్స్, సర్వయోగ అనాటమీ తదితర యోగాసనాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వాళ్లు తమను సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రణీత్ ఆథరైజ్డ్ టెస్టింగ్ సెంటర్‌ను రద్దు చేయాలి

### ఏఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ నిరసన.



ముత్తుకూరు, ( మేజర్ న్యూస్) కార్మికులకు నష్టం కలిగించే ప్రణీత్ ఆథరైజ్డ్ టెస్టింగ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ విభాగాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుచేసి కార్మికులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ఏ టి ఎస్ ను రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. ముత్తుకూరు, తోటపల్లి గూడూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు నగరం ప్రాంతాల చెందిన ఆటో కార్మికులు నిరసనకు దిగారు. సుమారు 400 మంది కార్మికులు కప్పల దొరువు వద్దకు చేరుకుని అక్కడ నుంచి ఏటీఎస్ సెంటర్ వరకు ర్యాలీ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎక్స్ సవరణ బిల్లులో రవాణా రంగ కార్మికులకు నష్టం కలిగించే అంశాలపై ముద్రించిన కరపత్రాలను కార్మికులు పంచిపెట్టారు. వాహనాలకు పాత పద్ధతిలోనే ఫిట్నెస్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని అదేవిధంగా సెన్సార్ పద్ధతిలో ఫిట్నెస్ సర్టిఫికెట్స్ ఇచ్చే పద్ధతి రద్దు చేస్తూ వాహందారులకు నష్టం కలిగిస్తున్న ఏ టి ఎస్ సెంటర్ ను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగింది. మండుటెండలో వందలాది మంది కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సిఐటియు అధ్యక్షులు టీవీ ప్రసాద్ మాట్లాడారు. కార్మికులు నష్టపోయే విధంగా ఏర్పాటుచేసిన ఈ సెంటర్ రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని పేర్కొన్నారు. జాతీయ రహదారి పైన వాహనాలు నిలిపి ఆందోళన చేసే పరిస్థితి తీసుకొస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి కే సురేష్, ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజా, సిఐటియు నాయకులు గడ్డం అంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు నక్క రాధయ్య , ఏపీ జెన్కో నాయకులు శ్యాం ప్రసాద్, ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు పి వెంకటరమణ కు సన్మానం



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో రూరల్ మండలం సర్వే పాలెం హై స్కూల్లో ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న వెంకట రమణ పదవి విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాఠశాలలో పనిచేయుచున్న హెడ్మాస్టర్లు, టీచర్లు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై పూలమాలలు సేవలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం అతిధులుగా హాజరైన వారు మాట్లాడుతూ, పివి రమణ తను పనిచేసిన కాలంలో మధుర స్మృతులను సభలో ఒక్కసారి జ్ఞాపకం చేసుకున్నారు. తన అమూల్యమైన కాలాన్ని హెచ్చించి తన పదవీ విరమణ కార్యక్రమాన్ని వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కావలి ఉప విద్యాశాఖ అధికారి ఎం. హరి ప్రసాద్ కావలి మండల ఎంఈఓ 1 బి. గోవిందయ్య, ఎంఈఓ 2 సిహెచ్ వెంకటసుబ్బయ్య, కావలి మండల లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీమంతం కార్యక్రమానికి హాజరైన ఆగ్రో చైర్మన్.



కావలి మేజర్ న్యూస్: కావలి నియోజకవర్గం దగదర్తి మండలం కంచర్ల వెంకటేశ్వర్లుబి శారద కుమార్తె శ్రీమంతం కార్యక్రమానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ మాలేపాటిని ఆహ్వానించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ఆగ్రో చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై వారిని ఆశీర్వదించారు.

## సంయుక్త సేవా సంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం



కావలి మేజర్ న్యూస్ : సంయుక్త సేవా సంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు నెల్లూరు పట్టణ వాస్తవ్యులు సంయుక్త సేవా సంస్థ సభ్యులైన కె. శ్రీనివాసరావు వారి సతీమణి ఎన్సీ లలిత మరియు వారి కుమారుడు జై సాయిబాబా జ్ఞాపకార్థం సందర్భంగా ఈ సమస్యలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవస్థాపకులు సురేంద్ర మాట్లాడుతూ, చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కే. శ్రీనివాస్ రావు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అలాగే వారి సతీమణి ఎంసీ లలిత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. లలిత అకాల మరణం పట్ల బాధను వ్యక్తపరిచారు.

## గ్రామాల అభివృద్ధిలో పారదర్శకత ఉండాలి




ముత్తుకూరు, (మేజర్ న్యూస్) గ్రామాల అభివృద్ధిలో పారదర్శకత ఉండాలని ప్రభుత్వ అధికారులు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి సూచికపై వర్క్ షాప్ నిర్వహణ కార్యక్రమం జరిగింది. పంచాయతీ సర్పంచులతో పాటు ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం గురించి అధికారులు అవగాహన కల్పించారు. ప్రభుత్వ నిధులు సక్రమంగా ఖర్చు పెట్టే విధంగా అధికారులు పనిచేయాలని ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, విస్తరణ అధికారి హేమంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆనందోత్సాహాలతో గణేష్ నిమజ్జనం

జలదంకి, మేజర్ న్యూస్: యువత కేరింతలు, మహిళల పూజలు, కాయ కర్పూర సమర్పణ, వినాయక విగ్రహాల ముందు డీజే లు, కోలాటాల తో జలదంకి మండలంలోని పలు గ్రామాలలో వినాయక నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి మూడవరోజు శుక్రవారం అయినా కూడా పలు గ్రామాలలోని వినాయక విగ్రహాలను భక్తులు నిమజ్జనానికి తీసుకెళ్లారు. జలదంకి, జమ్మలపాలెం ,9వ మైలు, వేములపాడు తదితర గ్రామాల నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం కోసం తుమ్మలపెంట తో పాటు పలు సముద్రతీరాలకు తీసుకెళ్లి, సముద్రంలో గణనాధుని గంగమ్మ తల్లి ఒడిలో చేర్చారు. విఘ్నాలు తొలగి, పాడి పంటలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ ఘననాధుని వేడుకున్నారు.



# అనధికార లే-అవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరించుకోండి : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అనధికార లే-అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. నెల్లూరులోని నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) అమల్లోకి వచ్చిందని, అనధికార లే-అవుట్లలో ప్లాట్లు కలిగిన వారు మార్కెట్ విలువలో 7 శాతం చెల్లించి వాటిని క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ఇలా చేస్తే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు రుణాలు పొందే వీలుంటుందని, భవన అనుమతులు కూడా సులభంగా లభిస్తాయని తెలిపారు. తెలిసి, తెలియక అనధికార ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. నెల్లూరు జిల్లాలో వివిధ మండలాల్లో పెద్ద ఎత్తున లే-%వుట్లు ఏర్పడ్డాయని, వీటిని రెగ్యులర్ చేసుకుంటే ప్లాట్ యజమానులు న్యాయబద్ధంగా లాభాలు పొందగలరని తెలిపారు. ప్రస్తుతం కావలి నియోజకవర్గంలోనే దాదాపు 825 ఎకరాల వరకు అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వీటిని క్రమబద్ధీకరిస్తే ప్రతి పేదవాడికి ధైర్యం కలుగుతుందని, అవసరమైతే ఆస్తిని అమ్ముకునే అవకాశం కూడా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇంటి నిర్మాణ సమయంలో చెల్లించాల్సిన 14 శాతం కంటే ఇప్పుడు కేవలం 7 శాతం మాత్రమే చెల్లిస్తే ప్లాట్ రెగ్యులరైజ్ అవుతుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి నారాయణ నాయకత్వంలో జిల్లాలో లేఅవుట్లన్నీ రెగ్యులర్ అయ్యేలా చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలందరికీ అభివృద్ధి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని.. అపహస్యం చేస్తోంది !

### ఎమ్మెల్సీ పర్వత రెడ్డి వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో కావలి వెళ్లే కార్యక్రమాన్ని అడ్డుకునే దిశగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి శుక్రవారం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే.హౌస్ అరెస్టులు చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ రాక్షస ఆనందం పొందుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనతో ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికుందా.. అనే సందేహం ప్రతి ఒక్కరిలో కలుగుతుందన్నారు. కావలిలో అధికార పార్టీ చేస్తున్న అక్రమాలను బయటపెట్టేలా కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తే వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణం అన్నారు. రామిరెడ్డికి ప్రతాప్ రెడ్డి కుటుంబానికి సంఘీభావం తెలియజేసేందుకు ఈరోజు కావలి వెళ్లే ప్రయత్నం చేస్తే పోలీసులు దాన్ని అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఈ విధమైన దుష్ట సంస్కృతి నెల్లూరు జిల్లాలో ఎన్నడు చూడలేదన్నారు అధికార పార్టీ నేతల ఆదేశాలతో వైఎస్ఆర్సిపి నేతలను ఎక్కడికి అక్కడ నిర్బంధించడం చూస్తుంటే ప్రజాస్వామ్యం కూని అయిందేమోనన్న అనుమానం కలుగుతుందన్నారు. కావలికొస్తే మిమ్మల్ని నరుకుతాం అని చెబుతున్న వారిని పోలీసు వదిలేసి.. బెదిరింపుబడ్డ వారిని ఈరోజు నిర్బంధించే పరిస్థితి వస్తుందంటే.. కూటమి ప్రభుత్వ దుర్మార్గాలు అర్థమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నాం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బెదిరేదే లేదన్నారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కావలికి వెళ్లి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని కుటుంబ సభ్యులు పరామర్శించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మూడవ రోజైన శుక్రవారం గణేష్ నిమజ్జోత్సవం నిర్వహించారు. మండల కేంద్రమైన ఏఎస్ పేట హిందూ ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని భారీగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటను 58 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. అలాగే గుడిపాడు గ్రామంలో లడ్డు వేలం పాటను నిర్వహించగా గ్రామానికి చెందిన జూపూడి వేణుగోపాల్ రెడ్డి రూ. 1.65 లక్షలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అనుమసముద్ర వినాయక్ సెంటర్ వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జోత్సవం చేపట్టారు. సమీపంలోని చెరువుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పేట ఎస్సై సైదులు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయమ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.









# మీరా మోదిన్ సతీమణి మాబ్జాని పార్థీవ దేహానికి నివాళి అర్పించిన : ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ములుముడి గ్రామం నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మీరా మోదిన్ సతీమణి మాబ్జాని పార్థీవ దేహానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ కుమార్ రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ములుముడి గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేజర్ జాన్‌చంద్‌కు నివాళులు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక జవహర్ భారతి కళాశాల ప్రాంగణంలో శనివారం మేజర్ జాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించింది. జాతీయ క్రీడాకారులు వారి క్రీడా నైపుణ్యాలను జ్ఞాపకం చేసుకునేందుకు భారత జాతీయ క్రీడా దినం జరుపుకోవడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఉంది. అందులో భాగంగానే శనివారం జాతీయ క్రీడా దినాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై, జాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇటువంటి వారిని జ్ఞాపకం చేసుకోవడం మనకు ఎంతో గర్వకారణం అన, వారి అడుగుజాడల్లో యువత ప్రస్తుతం నడవాలని క్రీడలను వలన శారీరిక దృఢత్వం పెరిగి తద్వారా ఆరోగ్యంగా ఉండడానికి కూడా ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కళాశాల క్రీడాకారులు, వాకర్స్ పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మెన్ రాపూరు చంద్రశేఖర్ ప్రమాణ స్వీకరణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోగాజకవర్గ పరిధిలోని పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన టిడిపి నేత నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మెన్‌గా రాపూరు చంద్రశేఖర్ ప్రమాణ స్వీకరణ చేశారు. అనంతరం రాపూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అనంతరం గతంలో నెల్లూరు మార్కెటింగ్ కమిటీ సభ్యులుగా పనిచేయడం జరిగిం దని తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి తనకు నెల్లూరు మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించినందుకు మా నాయకులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వ్యవసాయ మార్కెటింగ్ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసుల బాధితులకు ఆర్థిక సహాయం అందించాలి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పోక్సో కేసుల బాధితులకు అర్థిక సహాయం అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమగ్ర శిశు సంరక్షణ పథకం అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్యల నివేదిక గురించి ఆరా తీశారు. దత్తత స్వీకరణ పిల్లల విషయంలో నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మిక నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ముఖ్యమైన ప్రదేశాలలో గుర్తించిన బాల యాచకులను బడిలో చేర్పించాలన్నారు. ఇందుకుగాను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. యాచక వృత్తి చేసే బాలలకు స్పాన్సర్షిప్ పథకం గురించి అవగాహన కల్పించి వారు బడిలో చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్ డిసిపిఓ సురేష్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి, దిశ సిఐ సుబ్బారావు, సమగ్ర శిక్ష పిడి వెంకట సుబ్బయ్య, డిపిఓ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.


సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలువాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
9000118811, 9000483583

## భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న వేమిరెడ్డి బ్రదర్స్



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి 35వ ఆరాధన సందర్భాన్ని పురస్కరించుకొని బాద్రపద శుద్ధ షష్టి తిథి శుక్రవారం నెల్లూరు నగరంలోని కిసాన్ నగర్ సింహపురి కాలనీ ప్రాంతంలో పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. స్వామివారి పాద రేణువు మణి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు లెక్కల వెంకట్ రెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు కోమరి విజయమ్మ, వేణు గోపాల్, టిడిపి నేతలు ముడియాల నారాయణరెడ్డి, అర్చక స్వాములు శీను, గొట్టిపాటి కృష్ణ, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# నెల్లూరు నగర ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యం

- 14 డివిజన్ జగదీష్ నగర్ పార్క్ వద్ద అదానీ ఫౌండేషన్ సౌజన్యంతో ఎన్టీఆర్ సుజల సురక్షిత తాగునీటి పథకం ప్రారంభించిన మంత్రి నారాయణ
- అరాచక పాలన సాగించి టిడిపి హయాంలో చేసిన మంచి పనులన్నీ ఆపేసిన గత వైసీపీ ప్రభుత్వం
- అన్నక్యాంటీన్ ఆపేసి ప్రజల పొట్టకొట్టింది
- నెల్లూరులో డ్రింకింగ్ వాటర్ ఇస్తుంటే ఆపేసింది
- గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన మంత్రి నారాయణ
- ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పనిని నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- నెల్లూరులో డిసెంబర్ 2025 నాటికి ఇంటింటికి అందుబాటులోకి రానున్న తాగునీటి పథకం
- జూన్ 2026 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలలు ఆధునీకరణ
- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన గత వైసిపి ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో నెల్లూరులోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి రూ.135 కోట్ల మేర అప్పులు పాలు చేసిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. నెల్లూరు నగర పరిధిలోని 14వ డివిజన్ జగదీష్ నగర్ పార్క్ వద్ద అదానీ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల సురక్షిత తాగునీటి పథకాన్ని శుక్రవారం మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజలు, టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 2014-2019 ఏడాదిలోనే ఆరు మదర్ ప్లాంట్లు, 60 చిన్న ప్లాంట్ల ఏర్పాటుకు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. దాంతో నగరవాసులకు ఆరు లక్షల లీటర్లను అందజేసే విధంగా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అయితే గత ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో ఆ పనులను పట్టించుకోకుండా మూలన పడేసి తీరని నష్టానికి దారి తీసిందన్నారు. అయితే ప్రజా ఆశీస్సులతో అధికారం చేపట్టిన వెంటనే సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి తెలియజేశారు. ఆ క్రమంలోనే నెల్లూరు నగరంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించి నగర పరిధిలో మూడు మదర్ ప్లాంట్లు, 60 చిన్న ప్లాంట్ల ద్వారా ఒక్కొక్క ప్లాంట్ నుండి ఒక లక్ష లీటర్ల నీటిని రూపాయికే 20 లీటర్లు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. 60 చిన్న ప్లాంట్ల విషయంలో పది ప్లాంట్లు ప్రారంభించగా మరి నాలుగు ప్యాంటు రెడీగా ఉన్నాయని మరో 20 ప్లాంట్లు ప్రాసెస్‌లో ఉన్నాయని తెలిపారు. రానున్న రెండు మూడు మాసాల కాలంలో అన్ని ప్లాంటును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. గతంలో సంగం వద్ద నుండి 550 కోట్ల రూపాయలతో మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా మరో 550 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆ పనులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 165 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని, అందులో మెగా మరియు ఎల్ అండ్ టి కంపెనీలకు 30 కోట్లు అందించే విధంగా నిధులు మంజూరు కాబడ్డాయని తెలిపారు. డిసెంబర్ -2025 నాటికి పనులు పూర్తి చేసి 100శాతం 54 డివిజన్లకు తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రానున్న ఒక సంవత్సరం కాలంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాలువల వద్ద దోమలు చేరకుండా ఉండే విధంగా మరో 50 కోట్లు అదనంగా వెచ్చించి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. 2026 జూన్ నాటికి జిల్లాలోని పాఠశాలను ఆధునికరించి అందుబాటులోకి తేవడం జరుగుతుందని మంత్రి వివరించారు. స్థానిక నాయకులు కోరిక మేరకు 16వ డివిజన్లో రోడ్లు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు అన్నిటిని వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆపేసిందని తిరిగి వాటిని పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నెల్లూరు నగరంలో అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనలో ప్రజలు అనేక విధాల నష్టపోయారని ధ్వజమెత్తారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రజలకు చెప్పిన మాట ప్రకారం సుపరిపాలన అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జగదీష్ నగర్‌లో ఎన్టీఆర్ సుజల మంచినీటి పథకాన్ని ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. 2014-2019 కాలంలో ఈ పథకాలకు ప్రారంభోత్సవం జరిగిందని గుర్తు చేశారు. సిఎస్ఆర్ నిధులతో 60 ప్లాంట్లో ఏర్పాటు చేయనుండగా 10 ప్లాంట్ ను స్టార్ట్ చేసుకోవడం జరిగిందన్నారు. అధాని గ్రూప్ ఫౌండేషన్ నుంచి నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించడం జరుగు తుందని తెలిపారు. నారాయణ అంటేనే అభివృద్ధిని అభివృద్ధి అంటే నారాయణ అని కొనియాడారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేతారెడ్డి, కార్పొరేటర్ శ్రీకాంత్‌రెడ్డి, టిడిపి ప్రెసిడెంట్ సాయి పాల్గొన్నారు.